# టీఎస్‌పీఎస్సీ

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్/ సెక్షన్ ఆఫీసర్ మోడల్ పేపర్

## పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్

సమయం: 1 గం. 30 ని. మొత్తం ప్రశ్నలు: 100 మార్కులు: 100

**1.** కింది వాక్యాలను పరిశీలించండి.

A) వైశాల్యపరంగా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 12వ స్థానంలో ఉంది.

B) తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చ.కి.మీ.

పై వాక్యాల్లో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే

3) A, B సరైనవి 4) A, B సరైనవి కావు

**2.** కింది వాక్యాలను పరిశీలించండి.

A) తెలంగాణ రాష్ట్ర పుష్పం శాస్త్రీయనామం కాసియా అరిక్యులేటా.

B) తెలంగాణ రాష్ట్ర జంతువు శాస్త్రీయనామం ప్రాసోపిస్ సినరేరియా.

C) తెలంగాణ రాష్ట్ర వృక్షం శాస్త్రీయనామం యాక్సిస్ యాక్సిస్.

పై వాక్యాల్లో సరికానివి.

1) A, B 2) B, C 3) A, C 4) A, B, C

**3.** బృహస్పతి ఏ రాశిలోకి ప్రవేశించగానే గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి?

1) వృషభ రాశి 2) సింహ రాశి 3) కన్యా రాశి 4) తుల రాశి

**4.** NITI అంటే?

1) నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా

2) నేషనల్ ఇండస్ట్రియల్ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా

3) నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫరింగ్ ఆఫ్ ఇండియా

4) నేషనల్ ఇండస్ట్రియల్ ఫర్ ట్రాన్స్‌ఫామ్ ఇండియా

**5.** రామాయణంలో పేర్కొన్న 'సంజీవని ఔషధం' ఆనవాలు కనుక్కోవడానికి ఏ రాష్ట్రం ఆయుర్వేద నిపుణులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది?

1) ఉత్తరాఖండ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) ఛత్తీస్‌గఢ్ 4) బిహార్

**6.** తెలంగాణలో 'పోచేరా' జలపాతం ఎక్కడ ఉంది?

1) ఆదిలాబాద్ 2) నల్గొండ 3) వరంగల్ 4) మహబూబ్‌నగర్

**7.** విపత్తు నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ ఏది?

1) జాతీయ పోలీస్ అకాడమీ 2) అటవీ పరిశోధనా సంస్థ

3) జాతీయ పోషకాహార సంస్థ 4) జాతీయ అగ్నిశమన అకాడమీ

**8.** అంతర్జాతీయ సునామీ సమాచార కేంద్రం ఎక్కడ ఉంది?

1) గోవా 2) జకార్తా 3) హోనలూలు 4) పుదుచ్చేరి

**9.** కిందివాటిలో మానవ కారక విపత్తు ఏది?

1) వరద 2) భూకంపం 3) కరవు 4) బాంబు పేలుడు

**10.** భారత భూభాగంలో ఎంత శాతం వరదలకు గురయ్యే అవకాశం ఉంది?

1) 22% 2) 20% 3) 18% 4) 12%

**11.** కిందివాటిలో విపత్తు నిర్వహణలో భాగాలు

1) సంసిద్ధత 2) స్పందన 3) నివారణ 4) అన్నీ

**12.** 'అకస్మాత్తుగా లేదా పెద్ద దురదృష్టంగా సహజ నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటనను విపత్తు అంటారు' అనే నిర్వచనాన్ని ఇచ్చినవారు

1) యూఎన్‌వో 2) వరల్డ్ బ్యాంక్

3) యునెస్కో 4) ఆసియా అభివృద్ధి బ్యాంక్

**13.** జనాభా మీద విపత్తు ప్రభావాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలు

1) మెరుగైన ప్రణాళికలు 2) సన్నాహక అవగాహన 3) నివారణా చర్యలు 4) అన్నీ

**14.** భారతదేశంలో విపత్తు నిర్వహణ చట్టంను ఎప్పుడు చేశారు?

1) 2005, డిసెంబరు 11 2) 2006, డిసెంబరు 23

3) 2005, డిసెంబరు 23 4) 2005, నవంబరు 11

**15.** విపత్తు నిర్వహణపై అంతర్జాతీయంగా ఆన్‌లైన్ కోర్సులు నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం

1) వాల్డేన్ విశ్వవిద్యాలయం 2) కప్లాన్ విశ్వవిద్యాలయం

3) గ్రాండ్ కాన్యన్ విశ్వవిద్యాలయం 4) అన్నీ

**16.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అత్యధిక స్త్రీ పురుష నిష్పత్తి ఉన్న జిల్లా ఏది?

1) మహే (పుదుచ్చేరి) 2) చంపావత్ (ఉత్తరాఖండ్)

3) నిజామాబాద్ (తెలంగాణ) 4) దమన్ (డామన్, దయ్యూ)

**17.** కిందివాటిని పరిశీలించండి.

A) ప్రపంచంలో తొలి భూగర్భ రైల్వే మార్గాన్ని ఇంగ్లండ్‌లో వేశారు.

B) భారతదేశంలో అత్యంత విలాసవంతమైన రైలు ప్యాలెస్ ఆన్ వీల్స్

పై వాటిలో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B సరైనవి 4) A, B సరైనవి కావు

**18.** రిజర్వ్ బ్యాంక్ కంటే ముందు మనదేశంలో కేంద్ర బ్యాంక్ విధులను నిర్వర్తించిన బ్యాంక్ ఏది?

1) ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2) బ్యాంక్ ఆఫ్ ఇండియా

3) అలహాబాద్ బ్యాంక్ 4) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**19.** ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ ఎక్కడ ఉంది?

1) హైదరాబాద్ 2) పుణె 3) నాసిక్ 4) గ్వాలియర్

**20.** భారత జీవిత బీమా సంస్థ (LIC) ను ఎప్పుడు స్థాపించారు?

1) 1954, సెప్టెంబరు 1
2) 1956, సెప్టెంబరు 1
3) 1955, అక్టోబరు 1
4) 1957, అక్టోబరు 1

**21.** కిందివాటిలో సరైన జత ఏది?

| పుస్తకాలు | | రచయితలు |
|---|---|---|
| 1) ఐయామ్ మలాలా | – | మలాలా యూసఫ్ జాయ్ |
| 2) సచిన్ బోర్న్ టు బ్యాట్ | – | ఖలీద్ ఎ.హెచ్. అన్సారీ |
| 3) హాఫ్ గర్ల్‌ఫ్రెండ్ | – | చేతన్ భగత్ |

4) అన్నీ

**22.** బ్రేక్ జలసంధి కిందివాటిలో వేటిని కలుపుతుంది?

1) అమెరికా – అట్లాంటిక్ మహాసముద్రం
2) పసిఫిక్ – ఆర్కిటిక్ మహాసముద్రం
3) మధ్యధరా – అట్లాంటిక్ మహాసముద్రం
4) అట్లాంటిక్ – పసిఫిక్ మహాసముద్రం

**23.** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'నయాగరా జలపాతం' ఏ ఖండంలో ఉంది?

1) ఉత్తర అమెరికా
2) దక్షిణ అమెరికా
3) ఆసియా
4) ఆఫ్రికా

**24.** రాణి ఝాన్సీ సముద్ర (మెరైన్) జాతీయ ఉద్యానవనం ఎక్కడ ఉంది?

1) అండమాన్ నికోబార్ దీవులు
2) మహారాష్ట్ర
3) కోల్‌కతా
4) దిల్లీ

**25.** ఒట్టం దుర్గాల్ నృత్య రూపకం ఏ రాష్ట్రానికి చెందింది?

1) నాగాలాండ్
2) కేరళ
3) మణిపూర్
4) కశ్మీర్

**26.** కింది వాక్యాలను పరిశీలించండి.

A) రాష్ట్రంలో వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందేవారి శాతం 55.49.

B) గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ 3వ స్థానంలో ఉంది.

C) తెలంగాణలో మిరప పంటను అత్యధికంగా ఉత్పత్తి చేసే జిల్లా ఖమ్మం.

పై వాక్యాల్లో సరైనవి.

1) A, B
2) B, C
3) A, C
4) A, B, C

**27.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ – మహబూబ్‌నగర్, నల్గొండ
2) కవ్వాల్ టైగర్ రిజర్వ్ – కరీంనగర్
3) తెలంగాణ అటవీ విస్తీర్ణ శాతం – 23.89
4) అన్నీ

www.eenadupratibha.net

**28.** ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన 'జన్‌ధన్ యోజన' ఉద్దేశం

1) గ్రామీణ పేదల ఉత్పాదకతను పెంచడం. 2) జనాభాను శీఘ్రంగా నియంత్రించడం.

3) గ్రామీణ ప్రజల ఆదాయాలు పెంచడం. 4) ప్రజలను ఆర్థికంగా సమ్మిళితం చేయడం.

**29.** కిందివారిలో క్షీణ ప్రతిఫలాలు అనే భావనను ఎవరు ప్రవేశపెట్టారు?

1) హరాడ్ 2) స్మిత్ 3) మార్షల్ 4) రాబర్ట్స్

**30.** కింది వాక్యాలను పరిశీలించండి.

A) తెలంగాణలో తక్కువ జనసాంద్రత ఉన్న జిల్లా ఆదిలాబాద్.

B) గ్రామీణ ప్రాంతల్లో అత్యల్ప జనాభా ఉన్న జిల్లా కరీంనగర్.

పై వాటిలో సరికానిది.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B సరైనవి 4) A, B సరైనవి కావు

**31.** తెలంగాణలో అక్షరాస్యత శాతం

1) 66.46% 2) 20.34% 3) 48.34% 4) 6.76%

**32.** తెలంగాణలో నికర సాగువిస్తీర్ణం అధికంగా ఉన్న జిల్లా ఏది?

1) నల్గొండ 2) మహబూబ్‌నగర్ 3) ఆదిలాబాద్ 4) కరీంనగర్

**33.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) ద్వీపకల్ప నదుల్లో పెద్ద నది – కృష్ణానది

2) గోదావరి నది మైదానంలోకి ప్రవేశించే ప్రాంతం – పోలవరం

3) కృష్ణానది ఉపనదుల్లో పెద్దది – తుంగభద్ర

4) మహానది ఉపనదులు – ఇబ్, మాండ్

**34.** డూన్‌లు ఏయే పర్వత శ్రేణుల మధ్య ఉన్నాయి?

1) హిమాద్రి – హిమాచల్ 2) హిమాచల్ – శివాలిక్

3) శివాలిక్ – హిమాద్రి 4) ట్రాన్స్ హిమాలయాలు – శివాలిక్

**35.** కిందివాటిలో మామిడి జల్లులు పొందే రాష్ట్రం ఏది?

1) కేరళ 2) తమిళనాడు 3) ఆంధ్రప్రదేశ్ 4) అన్నీ

**36.** భారతదేశంలో 'అక్టోబరు వేడిమి' వాతావరణ స్థితి ఎక్కడ ఉంటుంది?

1) రాజస్థాన్ మైదానం 2) బెంగాల్ మైదానం

3) విశాఖ తీరం 4) మలబార్ తీరం

**37.** కిందివాటిలో రబ్బరు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) తమిళనాడు 2) కర్ణాటక 3) కేరళ 4) తెలంగాణ

**38.** భారతదేశంలో పొగాకు పంటను ప్రవేశపెట్టినవారు?

1) పోర్చుగీసువారు 2) బ్రిటిషర్లు 3) ఫ్రెంచ్‌వారు 4) డచ్‌వారు

**39.** తెలంగాణ ఏ రాష్ట్రంతో అత్యధిక భూ సరిహద్దును కలిగి ఉంది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**40.** కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఎక్కడ ఉంది?

1) పాల్వంచ  2) చెల్పూరు  3) జూరాల  4) పోచంపాడు

**41.** కింది వాక్యాలు పరిశీలించండి.

A) తెలంగాణలో మొదటి థర్మల్ పవర్ స్టేషన్ హుస్సేన్ సాగర్.

B) పోచంపాడు జల విద్యుత్ కేంద్రం నిజామాబాద్‌లో ఉంది.

పై వాటిలో సరైనవి.

1) A మాత్రమే  2) B మాత్రమే  3) A, B సరైనవి  4) A, B సరైనవి కావు

**42.** మాంగనీస్ ఖనిజం ఏ జిల్లాలో విస్తరించి ఉంది?

1) ఆదిలాబాద్  2) ఖమ్మం  3) కరీంనగర్  4) వరంగల్

**43.** తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రత ఏ జిల్లాలో నమోదవుతుంది?

1) నిజామాబాద్  2) కరీంనగర్  3) వరంగల్  4) నల్గొండ

**44.** తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఎవరు రచించారు?

1) అందె ఎల్లయ్య  2) సి. నారాయణ రెడ్డి  3) దాశరథి  4) సుద్దాల అశోక్‌తేజ

**45.** కిందివాటిలో ఏ నేల పప్పు ధాన్యాలకు అనుకూలమైంది?

1) ఒండ్రు  2) ఎర్ర  3) లేటరైట్  4) క్షార

**46.** హైదరాబాద్ సముద్ర మట్టానికి సుమారు ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?

1) 600  2) 100  3) 1000  4) 500

**47.** కిందివాటిలో ఫ్రెంచివారి వర్తక స్థావరం కానిది?

1) సూరత్  2) యానాం  3) చంద్రనగర్  4) బొంబాయి

**48.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) లాలా లజపతిరాయ్ – పంజాబ్ కేసరి  2) చిత్తరంజన్ దాస్ – దేశబంధు

3) సుభాష్ చంద్రబోస్ – నేతాజీ  4) జయప్రకాష్ నారాయణ్ – లోక్‌నాయక్

**49.** కిందివారిలో ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?

1) ఎం.జి.రనడే  2) బాలగంగాధర్ తిలక్  3) సురేంద్రనాథ్ బెనర్జీ  4) గోపాలకృష్ణ గోఖలే

**50.** 'వందేమాతరం' పత్రికను ఎవరు స్థాపించారు?

1) శిశిర్ కుమార్ ఘోష్  2) అనిబిసెంట్  3) అరబిందో ఘోష్  4) జవహర్‌లాల్ నెహ్రూ

**51.** 'గులాంగిరి' గ్రంథ రచయిత ఎవరు?

1) అంబేద్కర్  2) మహాత్మా గాంధీ  3) జ్యోతిబాపూలే  4) గోపాలకృష్ణ గోఖలే

**52.** కింది వాక్యాలను పరిశీలించండి.

A) వహాబి ఉద్యమాన్ని అణిచివేసిన వారు లార్డ్ ఎల్గిన్.

B) పంజాబ్‌లో కౌలుదారుల చట్టాన్ని రూపొందించింది లార్డ్ మేయో.

C) భారత్‌లో వ్యవసాయ వాణిజ్య శాఖలు ఏర్పాటు చేసింది లార్డ్ లారెన్స్.

పై వాక్యాల్లో సరికానివి.

1) A, B  2) B, C  3) A, C  4) A, B , C

www.eenadupratibha.net

**53.** కిందివారిలో ఇబ్రహీం కులీకుతుబ్‌షా ఆస్థానంలోని కవులు, వారి రచనలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) కందుకూరి రుద్రకవి – సుగ్రీవ విజయం

2) అద్దంకి గంగాధర కవి – తపతీ సంవరణోపాఖ్యానం

3) పొన్నెగంటి తెలగనార్యులు – యయాతి చరిత్ర

4) ఫిరోజ్ కవి – కుతుబ్‌షాహీ

**54.** మక్కా మసీదు నిర్మాణం ఎప్పుడు ప్రారంభమైంది?

1) క్రీ.శ.1610 2) క్రీ.శ.1614 3) క్రీ.శ.1617 4) క్రీ.శ.1615

**55.** కోహినూర్ వజ్రం లభించిన ప్రదేశం

1) కొల్లూరు 2) వజ్రకరూర్ 3) రత్నగిరి 4) పరిటాల

**56.** గారో, ఖాసీ అనే గిరిజన తెగలు ఏ రాష్ట్రంలో నివసిస్తున్నారు?

1) గుజరాత్ 2) అసోం 3) మణిపూర్ 4) త్రిపుర

**57.** తెలంగాణ జనాభాలో గిరిజనుల శాతం?

1) 10 నుంచి 12 2) 15 నుంచి 20 3) 20 నుంచి 25 4) 5 నుంచి 7

**58.** లేసులు, అల్లికల కళకు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ప్రాంతం?

1) దుమ్ముగూడెం 2) నిర్మల్ 3) కొత్తకోట 4) పోచంపల్లి

**59.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) అద్దకం కళకు ప్రసిద్ధిగాంచిన ప్రాంతం మెదక్.

2) ఇనుము, ఉక్కు ఆయుధ పరిశ్రమలకు పేరు పొందిన ప్రాంతం ఇందూరు.

3) ప్రాచీన కాలం నుంచి విశేష ఆదరణ పొందిన హస్తకళ చేనేత.

4) కుతుబ్‌షాహీల కాలంలో వజ్రాలకు సానపెట్టే పరిశ్రమ గోల్కొండలో ఉండేది.

**60.** కిందివాటిలో కాకతీయుల కాలంనాటి బంగారు నాణెం ఏది?

1) గద్వాణం 2) రూక 3) బిసాంత్ 4) వరాహం

**61.** కిందివాటిలో పశుపోషణకు సంబంధించిన తెలంగాణ పండుగను గుర్తించండి.

1) పొలాల అమావాస్య 2) బొడ్డెమ్మ 3) బోనాలు 4) బతుకమ్మ

**62.** 'వెట్టిచాకిరీ విధానమో రైతన్నా .............. ఎంత జెప్పినా తీరదో కూలన్న' అనే గీతాన్ని రచించినవారు?

1) సుద్దాల హనుమంతు 2) కాళోజీ

3) సోమసుందర్ 4) సుంకర సత్యనారాయణ

**63.** కిందివాటిలో లక్ష్మీకాంత్ మోహన్ రాసిన పోరాట నవల?

1) మృత్యుంజయులు 2) సింహగర్జన 3) ప్రజల మనిషి 4) జైలు

**64.** 2016, ఆగస్టు 5న గాలిలోని తేమ ద్వారా నీటిని తయారుచేసే స్కై వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి లక్ష్మారెడ్డి ఎక్కడ ప్రారంభించారు?

1) హైదరాబాద్‌లోని ప్రగతి నగర్ 2) ఆదిలాబాద్‌లోని జైపూర్

3) మెదక్‌లోని గజ్వేల్ 4) రంగారెడ్డిలోని వికారాబాద్

**65.** దేశంలోనే తొలిసారిగా గగన పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆధునిక పద్ధతిలో భూ సమగ్ర సర్వేను ప్రారంభించిన జిల్లా?

1) రంగారెడ్డి 2) మెదక్ 3) కరీంనగర్ 4) నిజామాబాద్

**66.** సంక్షేమ వసతిగృహాల్లో ఉండే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం?

1) మధ్యాహ్న భోజన పథకం, సన్నబియ్యం పథకం

2) భోజనామృతం – సద్దిమూట

3) సుభోజనం

4) మధ్యాహ్న భోజన పథకం, సన్నబియ్యం పథకం, సుభోజనం

**67.** 'ఆరోగ్య లక్ష్మి' పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2015, జనవరి 1 2) 2016, జనవరి 1

3) 2015, మార్చి 12 4) 2015, సెప్టెంబరు 9

**68.** సమ్మక్క – సారక్క జాతర ఏ ప్రాంతంలో జరుగుతుంది?

1) మెదక్ 2) ఆదిలాబాద్

3) వరంగల్ 4) మహబూబ్‌నగర్

**69.** 1972లో తెలంగాణ స్పిన్నింగ్ వీవింగ్ మిల్స్‌ను ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) బోధన్ 2) నిర్మల్ 3) బాసర 4) తూప్రాన్

**70.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం – 1992ను రాజ్యాంగంలో ఏ షెడ్యూల్‌లో చేర్చారు?

1) 7 2) 9 3) 6 4) 11

**71.** విత్తనానికి పునరుత్పత్తి సామర్థ్యం లేకుండా చేసే టెక్నాలజీ

1) టెర్మినేటర్ 2) బోల్‌గార్డ్ 3) రెమెడియేషన్ 4) పేస్‌మేకర్

**72.** విద్యుత్ వలయంలో కెపాసిటర్ ఉపయోగం ఏమిటి?

1) వోల్టేజిని తగ్గించేందుకు 2) వోల్టేజిని పెంచేందుకు

3) ఎలక్ట్రిక్ ఛార్జ్‌ని నిల్వ ఉంచేందుకు 4) ఎలక్ట్రిక్ ఛార్జ్‌ని ఉత్పత్తి చేసేందుకు

**73.** ఏ ప్రాంతంలో ఓజోన్ రంధ్రం పూడుకుపోవడం ప్రారంభమైందని యూకే లీడ్స్ విశ్వవిద్యాలయం పరిశోధకులు సోలోమన్ పేర్కొన్నారు?

1) ఆర్కిటిక్ ప్రాంతం 2) అంటార్కిటిక్ ప్రాంతం

3) ఆఫ్రికా ప్రాంతం 4) హిందూ మహాసముద్రం

**74.** అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) వియన్నా 2) బెర్న్ 3) జెనీవా 4) రోమ్

**75.** ఇన్‌శాట్ ఉపగ్రహాలను ఎప్పటి నుంచి ప్రయోగిస్తున్నారు?

1) 1980 2) 1981 3) 1982 4) 1983

**76.** 'సబోని' అనేది ఒక

1) మొక్క నుంచి తయారుచేసిన ఉప్పు 2) నూతనంగా తయారుచేసిన వరి వంగడం

3) నూతన గోధుమ వంగడం 4) నూతన యుద్ధ నౌక

**77.** LANను విస్తరించండి.

1) Local Area Network
2) Link Access Network
3) Linux Application Network
4) Local Access Network

**78.** ప్రొటీన్ల లోపం వల్ల కలిగే వ్యాధి?

1) మెరాస్మస్ 2) క్వాషియార్కర్ 3) స్థూలకాయత్వం 4) రేచీకటి

**79.** 'బోర్డుటెల్లా పెర్టుసిస్' అనే బ్యాక్టీరియా ఏ వ్యాధిని కలగజేస్తుంది?

1) ధనుర్వాతం 2) కోరింత దగ్గు 3) క్షయ 4) డిఫ్తీరియా

**80.** మెండల్ తన పరిశోధనల కోసం ఉపయోగించిన మొక్క?

1) గులాబీ 2) అడవి బఠానీ 3) లమార్కియానా 4) తీపి బఠానీ

**81.** వ్యాక్సినేషన్‌ను మొదట కనుక్కున్న శాస్త్రవేత్త ఎవరు?

1) లూయీ పాశ్చర్ 2) రొనాల్డ్ రాస్ 3) రాబర్ట్ బ్రౌన్ 4) ఎడ్వర్డ్ జెన్నర్

**82.** ఈస్ట్ కణాలు కింది ఏ ద్రావణంలో సమృద్ధిగా పెరుగుతాయి?

1) చక్కెర ద్రావణం 2) ఉప్పు నీరు 3) స్వేదన జలం 4) అన్నీ

**83.** బంగాళదుంపలో ఫలవంతమైన భాగం?

1) వేరు 2) పత్రం 3) కాండం 4) మొగ్గ

**84.** కింది ఏ మిశ్రమ లోహంలో జింక్ లేదు?

1) ఇత్తడి 2) గన్‌మెటల్ 3) సోల్డర్ 4) జర్మనీ సిల్వర్

**85.** కిందివాటిలో అధిక చర్యాశీలత ఉన్న మూలకం ఏది?

1) క్లోరిన్ 2) ఫ్లోరిన్ 3) బ్రోమిన్ 4) అయోడిన్

**86.** కిందివాటిలో నవ్వు పుట్టించే వాయువుగా దేన్ని పిలుస్తారు?

1) కార్బన్ డై ఆక్సైడ్
2) సల్ఫర్ డై ఆక్సైడ్
3) నైట్రస్ ఆక్సైడ్
4) క్లోరోఫాం

**87.** శక్మాంతరాన్ని దేంతో కొలుస్తారు?

1) వోల్ట్‌మీటర్ 2) అమ్మీటర్ 3) రెక్టిఫయర్ 4) గాల్వనో మీటర్

**88.** ఆకాశం నీలం రంగులో కనిపించడానికి కారణం?

1) కాంతి పరిక్షేపణం 2) కాంతి విక్షేపణం 3) వ్యతికరణం 4) వివర్తనం

**89.** పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టంకు సంబంధించిన నిబంధనలు ఏ షెడ్యూల్‌లో ఉన్నాయి?

1) 8 2) 9 3) 10 4) 11

**90.** రాష్ట్రానికి సంబంధించిన మొదటి న్యాయాధికారి

1) అటార్నీ జనరల్
2) సొలిసిటరీ జనరల్
3) అడ్వకేట్ జనరల్
4) ఆడిటర్ జనరల్

**91.** పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) రాష్ట్రపతి 2) లోక్‌సభ స్పీకర్ 3) ఉపరాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

**92.** ప్రాథమిక హక్కుల్లో ఏ హక్కు సామాజిక అంతరాలను నిషేధిస్తుంది?

1) ఆస్తి హక్కు
2) దోపిడీ నిరోధక హక్కు
3) సమానత్వపు హక్కు
4) స్వేచ్ఛా హక్కు

**93.** 'న్యాయ సమీక్ష' అధికారాన్ని ఏ దేశం నుంచి గ్రహించారు?

1) బ్రిటన్ 2) అమెరికా 3) ఫ్రాన్స్ 4) జర్మనీ

**94.** కిందివారిలో రాష్ట్రపతి పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనవారు?

1) వి.వి. గిరి
2) నీలం సంజీవరెడ్డి
3) జ్ఞానీ జైల్ సింగ్
4) ఆర్. వెంకట్రామన్

**93.** రాజ్యాంగంలో పౌరసత్వం గురించి ఏ భాగం తెలియజేస్తుంది?

1) 3 2) 2 3) 4 4) 1

**96.** తెలంగాణ రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారిగా 2017, సెప్టెంబరు 15న ఎవరు బాధ్యతలు స్వీకరించారు?

1) పులుచెరు విష్ణుదేవ్
2) రంజన్ ఆచార్య
3) లంక శోభనాద్రీశ్వర రావు
4) ములుగు శ్రావణ్‌బాబు

**97.** ప్రపంచంలో తొలిసారిగా పవన విద్యుత్ ఉత్పత్తి కోసం సముద్రంలో తేలియాడే గాలి మరలను 'హైవిండ్ ప్రాజెక్ట్' పేరుతో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) స్కాట్లాండ్ 2) ఫిన్‌లాండ్ 3) ఐర్లాండ్ 4) ఐస్‌లాండ్

**98.** 2017, జులై 17న బ్రిక్స్ దేశాల కార్మిక మంత్రుల సదస్సు ఎక్కడ జరిగింది?

1) సావోపోలో 2) చాంగ్‌కింగ్ 3) డర్బన్ 4) కజన్

**99.** జాతీయ ఆరోగ్య మిషన్ కింద తెలంగాణకు 2017 – 18లో ఎంత మొత్తంలో నిధులను కేంద్రం మంజూరు చేసింది?

1) రూ.532.88 కోట్లు
2) రూ.1032.88 కోట్లు
3) రూ.1532.88 కోట్లు
4) రూ.2032.88 కోట్లు

**100.** రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?

1) అశోక్ మాలిక్ 2) భరత్‌లాల్ 3) సంజయ్ కొఠారీ 4) జిగ్నేష్ షా

## సమాధానాలు

1-3; 2-2; 3-2; 4-1; 5-1; 6-1; 7-4; 8-3; 9-4; 10-4; 11-4; 12-1; 13-4; 14-3; 15-4; 16-1; 17-3; 18-1; 19-3; 20-2; 21-4; 22-4; 23-1; 24-1; 25-3; 26-4; 27-2; 28-4; 29-1; 30-2; 31-1; 32-2; 33-1; 34-2; 35-4; 36-2; 37-3; 38-1; 39-1; 40-2; 41-3; 42-1; 43-2; 44-1; 45-2; 46-1; 47-4; 48-2; 49-3; 50-3; 51-3; 52-2; 53-4; 54-3; 55-1; 56-2; 57-1; 58-1; 59-4; 60-1; 61-1; 62-1; 63-2; 64-1; 65-2; 66-1; 67-1; 68-3; 69-2; 70-4; 71-1; 72-3; 73-2; 74-1; 75-3; 76-1; 77-1; 78-2; 79-2; 80-4; 81-4; 82-1; 83-3; 84-3; 85-1; 86-3; 87-1; 88-1; 89-3; 90-3; 91-2; 92-3; 93-2; 94-2; 95-2; 96-1; 97-1; 98-2; 99-3; 100-3.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు రూపొందించారు)**

www.eenadupratibha.net